COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 11.03.2016

# బుడగ జంగాలను ఎస్సీలుగా గుర్తించాలి.

తమని ఎస్సీలుగా కొనసాగించే జి.వో.ని పునరుద్దరించాలన్న బుడగ జంగాల న్యాయమైన కోర్కెలను తెలుగుదేశం ప్రభుత్వం పరిష్కరించకపోగా అరెస్టులు, నిర్భంధాన్ని ప్రయోగించడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ ఖండిస్తుంది

2008 వరకు ఎస్సీలుగా పరిగణించి సర్టిఫికేట్లు ఇస్తూ వచ్చిన ప్రభుత్వం ఎస్సీ జాబితా నుండి వీరిని తొలగించడంతో ఒక్కసారిగా వీరు విద్య, ఉపాధి అవకాశాలు కోల్పోయారు. ఎన్నికలకు ముందు టిడిపి వాగ్ధానం చేసినా అమలు చేయలేదు. సుమారు 50సార్లు పైగా సమస్య పరిష్కరించాలని స్వయంగా ముఖ్యమంత్రిని కలిసి విజ్ఞప్తి చేస్తే పరిష్కరిస్తామంటూనే కాలయాపన చేసింది. నేడు వీరిని అరెస్టు చేసి ప్రభుత్వ చర్యను ఖండిస్తున్నాము.

రాజ్యాంగంలో యాచకవృత్తి కలిగిన వారిని ఎస్సీలుగా పరిగణించాలని స్పష్టంగా ఉంది. మన రాష్ట్రంతోపాటు పరిసర నాలుగు రాష్ట్రాల్లో వీరిని ఎస్.సి.లుగా గుర్తించారు. 2008 అనంతరం ఎస్సీ జాబితా నుండి తొలగించడంతో వీరి ఆందోళన మొదలైంది. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాము. ఇప్పటికైనా ప్రభుత్వం వీరిని ఎస్సీ జాబితాల్లో చేర్చి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాము.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి